సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వ బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ: 25/10/2019**

## ది నీడ్స్ ఆఫ్ లైఫ్ సహకార బ్యాంక్ లిమిటెడ్, ముంబై, మహారాష్ట్ర - బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949, (సహకార సంఘాలకు వర్తించేది) సెక్షన్ 35A క్రింద నిర్దేశాలు

అక్టోబర్ 26, 2018 నాటి ఆదేశం ద్వారా **ది నీడ్స్ ఆఫ్ లైఫ్** సహకార **బ్యాంక్ లిమిటెడ్, ముంబై, మహారాష్ట్ర** ను అక్టోబర్ 29, 2018 పని వేళల ముగింపు నుండి సమీక్షకు లోబడి, ఆరు నెలల కాలానికి భారతీయ రిజర్వ బ్యాంకు నిర్దేశాల క్రింద ఉంచింది. ఏప్రిల్ 24, 2019 నాటి ఆదేశం ద్వారా అట్టి నిర్దేశాలు మరో ఆరు నెలల కాలానికి అక్టోబర్ 29, 2019 వరకు, సమీక్షకు లోబడి పొడిగించబడ్డాయి

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949, సెక్షన్ 56 తో కలిపి, సెక్షన్ 35A యొక్క సబ్ సెక్షన్ (1) క్రింద సమకూరిన అధికారాల క్రింద అక్టోబర్ 26, 2018 నాటి ఆదేశం ద్వారా విధించబడిన మరియు చివరిగా అక్టోబర్ 29, 2019 వరకు పొడిగించబడిన నిర్దేశాలు, అక్టోబర్ 16, 2019 నాటి ఆదేశం ద్వారా మరో ఆరు నెలల కాలానికి అక్టోబర్ 30, 2019 నుండి ఏప్రిల్ 29, 2020 వరకు సమీక్షకు లోబడి, అమలులో వుంటాయని భారతీయ రిజర్వ బ్యాంకు తెలియజేస్తుంది.

పై నిర్దేశాల ఇతర నియమ నిబంధనలలో ఎట్టి మార్పులు వుండవు. నిర్దేశాల పొడిగింపు మరియు/లేదా సవరణల అక్టోబర్ 16, 2019 నాటి ఆదేశం యొక్క నకలు, బ్యాంకు ప్రాంగణంలో ప్రజా వీక్షణార్థం ప్రదర్శించబడినది.

పైన పేర్కొన్న నిర్దేశాల పొడిగింపు మరియు/లేదా సవరణలు బ్యాంకు యొక్క ఆర్థిక స్థితిలో గణనీయమైన మెరుగుదల పట్ల భారతీయ రిజర్వు బ్యాంకు సంతృప్తికరంగా ఉందని భావించరాదు.

**(యోగేష్ దయాళ్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2019-2020/1030**